విషయము నంబరు :- 652 P.43

గాజువాక పంచాయితీ - ప్లాటు యొక్క విస్తీర్ణము మరియు వెడల్పు తక్కువగా ఉన్న ప్లాను లకు నిబంధన సడలింపును గూర్చి.

- - - - -

ఎజెండా నోటు :-

ఈ దిగువ నేయబడిన ధరఖాస్తుదారులు గాజువాక పంచాయితీ ఏరియాలో ఇల్లు కట్టుకొనుటకు ప్లానులు ఆమోదము కొరకు పంపి యున్నారు. వారి యొక్క స్థల విస్తీర్ణము 150 చ.మీ. మరియు స్థల వెడల్పులు 9 మీటర్లు డి.సి.ఆర్. నిబంధనల ప్రకారము ఉండవలసిన దానికంటే తక్కువగా ఉన్నవి.

| క్రమసంఖ్య | ధరఖాస్తుదారుని పేరు | సర్వే నం.మరియు గ్రామము. | విస్తీర్ణము | వెడల్పు |
|---|---|---|---|---|
| 1. | శ్రీ వై. నారాయణ రావు | 1/3, గాజువాక | 147.95 చ.మీ | 8.07 మీ. |
| 2. | శ్రీ సి.హెచ్.బంగార రాజు | డిటో | 147.95 చ.మీ. | 6.95 మీ. |
| 3. | శ్రీ ఎమ్.దాలయ్య | 54 గాజువాక | 109.14 చ.మీ. | 6.03 మీ. |

మొదటి రెండు ధరఖాస్తుదారులు సేల్ డీడ్లు మరియు మూడవ ధరఖాస్తుదారుడు ఎ.వి.జగ్గారావు మరియు ఇతరులు పేర్లుగల సెటిల్ డీడ్లు పంపి యున్నారు.

మొదటి రెండు బిల్డింగు ప్లాన్లు యొక్క స్థలములు బిల్ట్ అప్ ఏరియాలోను మరియు బాగుగా అభివృద్ధి చెందిన ఏరియాలోను గలవు. ఈ ఏరియాలో మెటల్ రోడ్లు మరియు వీధి దీపములు గలవు. ఇవి గాజువాక జోనల్ డవలప్‌మెంటు ఏరియాలో గలవు.

డి.సి.ఆర్.రెగ్యులేషన్లు ప్రకారము స్థల విస్తీర్ణము 150 చ.మీటర్లు మరియు స్థల వెడల్పు 9 మీటర్లు ఉండవలయును. గాని ధరఖాస్తుదారుల యొక్క స్థల విస్తీర్ణము మరియు వెడల్పులు ఈ క్రింది విధముగా నేయబడినవి.

| ప్లాట్ల విస్తీర్ణము | ప్లాట్ల వెడల్పు |
|---|---|
| 147.95 | 8.07 |
| 147.95 | 6.95 |

ఇంతకుముందు వీరి ధరఖాస్తులు ఆమోదము కాలేదు. వీరల వారు తమ ప్లానులు తిరిగి పరిశీలించుటకు పంపి యున్నారు.

మూడవ ధరఖాస్తుదారుడగు శ్రీ ఎమ్. దాలయ్య గారి స్థలము దట్టముగా కట్టడములతో నిండి యున్నది మరియు బాలచెరువు రోడ్డునకు ఎదురుగాను, మరియు కొత్తగాజువాకకు 100 మీటర్లు దూరములో యున్నది. రోడ్లు మరియు ఇతర అభివృద్ధి ప్రాజెక్టు ప్రొపోజలు ఆమోదము కాబడిన గాజువాక జోనల్ డవలప్‌మెంటు ప్లాను ప్రకారము కలదు.

.. 2వ పేజీ.

గాజువాక జోనల్‌డవలప్ మెంటు ప్లాను ప్రకారము ఈ స్థలము విక్సిడ్ రెసిడెన్షియల్ స్థల వినియోగములో యున్నది. మరియు ఈ బిల్డింగు ప్లానులో ముందు గది కొట్టుగాచూపి యున్నారు. ఈ స్థలమునకు మూడు వైపుల గల స్థలములలో పూర్తిగా కట్టడములు నిర్మించి యున్నారు. ఈ ధరఖాస్తుదారునికి ఎక్కువ స్థలము పొందుటకు అవకాశము లేదు. ఈ ధరఖాస్తుదారుడు చాకలి కులమునకు చెందిన బలహీన వర్గము వాడు.

ఈ పై కారణముల వలన ఈ విషయమును స్థల విస్తీర్ణము మరియు స్థల వెడల్పు నిబంధనలు సడలింప వలసినదిగా ఉడా కమిటీ ముందుంచడ మైనది.

- - - -

17. 652 Approved.

25/2/89